
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
5**
ఆదివారం 21 జనవరి 2024



ధర్మపురిలో భక్తుల రద్దీ 7లో..
ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం 8లో..

భారీ బకాయిదారులే 'టార్గెట్'



- సీఎంఆర్ వసూలుకు అధికారుల కసరత్తులు
- గడువులోగా బియ్యం అప్పగించకుంటే 25 శాతం ఫైన్
- డిఫాల్ట్ అయిన మిల్లర్లపై చర్యలకు యోచన
- ఎఫ్‌సీఐకి అప్పగించడానికి 12 రోజులే గడువు
- జిల్లాలో 2022-23 వానాకాలం సీజన్ సీఎంఆర్ 82 శాతమే పూర్తి

జగిత్యాల, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సేకరించడంలో అధికారులు కొత్త పద్ధతి అవలంబిస్తున్నారు. భారీ బకాయిదారులే టార్గెట్‌గా దృష్టి సారిస్తున్నారు. డిఫాల్ట్ అయిన మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి కసరత్తులు చేస్తున్నారు. తాజాగా హైద్రాబాద్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఇందుకు అనుగుణంగా దిశ నిర్దేశం చేశారు. రైస్ మిల్లర్ల నుంచి బియ్యాన్ని తీసుకొని ఎఫ్‌సీఐకి అప్పగించడానికి ఇంకా 12 రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో లక్ష్యాన్ని చేరుకోవడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు.

వసూలుకు చర్యలు...

అధికారులు మొదట పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోయిన మిల్లులే లక్ష్యంగా చర్యలు దిగుతున్నారు. పురోగతి ఉన్న మిల్లులకు కొంతమేర గడువు ఇస్తూ సున్నితంగా హెచ్చరిస్తూ సాధ్యమైనంత మేరకు వసూలు చేయాలని చూస్తున్నారు. బకాయిదారుల జాబితాను సైతం విడుదల చేశారు. పెద్ద మొత్తంలో సీఎంఆర్ మిగిలిపోయి ఉన్న మిల్లులను గుర్తించారు. వెంటనే ఆయా మిల్లుల్లో తనిఖీలు నిర్వహించేందుకు ఉన్నతాధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. వీరితో పాటు మిగిలిన మిల్లర్ల బకాయిలు పూర్తిగా వసూలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

బినామీ మిల్లులకు ధాన్యం కేటాయింపుల వల్లే...

కొందరు పలుకుబడి కలిగిన మిల్లర్లు చిన్న మిల్లులను అద్దెకు తీసుకో వడం, బినామీ మిల్లుల పేరిట పెద్ద మొత్తంలో సీఎంఆర్ ధాన్యం కేటాయింపులు చేయించుకున్నట్లు సమాచారం. వారు తిరిగి బియ్యం ఇవ్వకుండా గడుపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ఈ బినామీ మిల్లర్లు పెద్ద పెద్ద నాయకులతో పైరవీలు చేయించుకొని అధికారులు తమ జోలికి రాకుండా చేసుకున్నారు. ఇందులో ఓ మాజీ ఎమ్మెల్యే, కీలక పదవులు ఉన్న నేతలు, ప్రస్తుతం అధికారం ఉన్న పార్టీలో చలామణి అవుతూ కప్పు గంతులు వేస్తున్న ఓ బడా వ్యాపారి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

సదరు వ్యాపారికి చెందిన రైస్ మిల్లులో రూ. కోట్ల విలువ గల ధాన్యం నిల్వలు లేవని బహిరంగంగా చర్చలు జరుగుతున్నాయి. కొందరు కొత్తగా రైస్ మిల్లర్లకు సైతం అధికారులు సహకరించి బినామీ మిల్లుల పేరిట వాటికి రూ. కోట్ల విలువ గల ధాన్యాన్ని అప్పగించినట్లు విమర్శలున్నాయి. ఈ మిల్లుల్లోనే పెద్ద మొత్తంలో బియ్యం బకాయిలున్నట్లు సమాచారం. గతంలో మొండి బకాయిదారుల సంఖ్య 10 శాతం ఉండగా ప్రస్తుతం అధికారుల ఉదాసీనత వల్ల, రాజకీయ ఒత్తిడిల వల్ల వారి సంఖ్య 30 శాతానికి పెరిగిందని సివిల్ సప్లయి అధికారులే చర్చించుకుం టున్నారు.

జిల్లాలో సీఎంఆర్ అప్పగింత ఇలా..

జిల్లాలో 2022-23 వానాకాలం సీజన్‌కు సంబంధించి 67 పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు, 60 రా రైస్ మిల్లులకు అధికారులు ధాన్యం అప్పగించారు. ఇందులో ఈనెల 16వ తేదీ వరకు జిల్లాలో అన్ని మిల్లులు కలిపి 7,807 ఏసీకేల బియ్యం అప్పగించాల్సి ఉండగా 6,264 ఏసీకేలు అప్పగించగా 1,544 ఏసీకేల బియ్యం బకాయిలున్నాయి. జిల్లాలో లక్ష్యంలో కేవలం 82 శాతం మాత్రమే సీఎంఆర్ బియ్యం సేకరణ పూర్తయింది. పారా బాయిల్డ్ రైస్ మిల్లులు 4,953 ఏసీకేల బియ్యం అప్పగించాల్సి ఉండగా 4,262 ఏసీకేల బియ్యం అప్పగించింది. ఇంకా 691 ఏసీకేల బియ్యం బకాయి ఉంది. జిల్లాలో పారా బాయిల్డ్ రైస్ మిల్లులు లక్ష్యం లో కేవలం 87 శాతం పూర్తి చేసింది. అదే విదంగా రా రైస్ మిల్లులు 2,854 ఏసీకేల బియ్యం అప్పగిం చాల్సి ఉండగా 2002 ఏసీకేల బియ్యం అప్పగిం చాయి. ఇంకా 852 ఏసీకేలు అప్పగించాల్సి ఉంది. జిల్లాలో రా రైస్ మిల్లులు లక్ష్యంలో 82 శాతం పూర్తి చేశాయి. ఈనెలాఖరు వరకు వంద శాతం లక్ష్యం పూర్తి చేయాల్సి ఉంది.

రూ. కోట్ల విలువ గల ధాన్యం అమ్ముకోవడం వల్లే...

జిల్లాలో పలువురు రైస్ మిల్లర్లు రూ. కోట్ల విలువ గల ప్రభుత్వ ధాన్యాన్ని అమ్ముకోవడం వల్లే సీఎం ఆర్ అప్పగించడంలో లక్ష్యం నెరవేరడం లేదని తెలుస్తోంది. 2022-23 వానాకాలం, యాసంగి సీజన్‌లకు సంబంధించి మిల్లర్ల వద్ద ధాన్యం నిల్వలు నిర్ణీత సంఖ్య మేరకు లేవన్న విమర్శలున్నాయి. వానా కాలం సీజన్ ప్రక్రియ ఈనెలాఖరులోగా పూర్తి చేయాల్సి ఉంది. వాస్తవానికి గత యేడాది డిసెం బరుతోనే గడువు ముగియగా, మిల్లర్ల అభ్యర్థన మేరకు జనవరి 31వ తేదీ వరకు గడువు పొడగించారు.ఈ గడువులోగా బియ్యం అప్పగిం చాలని అధికారులు మిల్లర్లపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. అయితే మిల్లర్లకు ధాన్యం అప్పగించినప్పటి నుంచి అధికా రులు సక్రమంగా పర్యవేక్షణ జరపకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని మిల్లర్లే ఆరోపిస్తున్నారు. ఒక్కో మిల్లు కెపాసిటీని బట్టి ఆ నెలలో సదరు మిల్లు మర ఆడిం చాల్సిన ధాన్యం ఎంత, వాస్తవానికి మరపట్టిన ధాన్యం ఎంత, అందులో సీఎంఆర్ అప్పగించింది ఎంత అన్న వివరాలతో ఏ నెలకు ఆ నెల సమీక్షిస్తే బకాయి పరిస్థితి ఎదురుకాదన్న అభిప్రాయాలను మిల్లర్లు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం వల్లే అక్రమాలు చోటు చేసుకోవడం, లక్ష్యం మేరకు సీఎంఆర్ పూర్తి కాకపోవడం జరుగుతుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

బడా బకాయిలు ఇలా..

జిల్లాలో సీఎంఆర్ అప్పగింత లో పారా బాయిల్డ్ రైస్ మిల్లుల కంటే రా రైస్ మిల్లుల బకాయిలు ఎక్కువగా ఉన్నాయి. జిల్లాలోని రా రైస్ మిల్లుల్లో కోరుట్లలో ఓ మిల్లు రెండు శాతం, ఇబ్రహీంపట్నం మండలం గోదూరులో ఓ మిల్లు 15 శాతం, మల్యాల మండ లం బల్వంతపూర్‌లో ఓ మిల్లు 20 శాతం, మల్లాపూర్‌లో ఓ మిల్లు 16 శాతం, జగి త్యాల రూరల్ మండ లం పొలాసాలో ఓ మిల్లు 21 శాతం, కల్లెడలో ఓ మిల్లు 26 శాతం, వెల్గటూరులో ఓ మిల్లు 20 శాతం, కథలాపూర్‌లో ఓ మిల్లు 44 శాతం, ధర్మపురిలో ఓ మిల్లు 42 శాతం, పె గడపల్లిలో ఓ మిల్లు 34 శాతం మాత్రమే సీఎంఆర్ అప్పగించి భారీ స్థాయిలో ఉన్న టాప్ టెన్ బకాయి ఉన్నట్లు అ ధికారులు జాబితా రూపొందించారు. పారా బాయిల్డ్ రైస్ మిల్లుల్లో జగి త్యాల రూరల్ మండలం తక్కలపల్లిలో ఓ మిల్లు 15 శాతం, ఇదే గ్రామంలో మరో మిల్లు 51 శాతం, మ ల్లాపూర్ మండలం మొగిలిపేటలో ఓ మిల్లు 44 శాతం, కథలాపూర్ మండలంలో ఓ మిల్లు 86 శాతం, కొడిమ్యాల మండలంలో ఓ మిల్లు 87 శాతం, బుగ్గా రం మండలం చిన్నాపూర్‌లో ఓ మిల్లు 78 శాతం, ధ ర్మపురి మండలం తిమ్మాపూర్‌లో ఓ మిల్లు 84 శాతం మాత్రమే సీఎంఆర్ అప్పగించి భారీ మొత్తంలో బకాయి ఉన్నట్లు అధికారులు జాబితా రెడీ చేశారు.

భూసేకరణపై అభ్యంతరాలు తెలపాలి

ఆర్డీవో నర్సింహమూర్తి



మాట్లాడుతున్న ఆర్డీవో నర్సింహమూర్తి

కొడిమ్యాల, జనవరి 20 : జాతీయ రహదారి 563 నిర్మాణంలో బాగంగా భూసేకరణపై భూ యజమానులకు, రైతులకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్న తెలుపాలని జగిత్యాల ఆర్డీవో నర్సింహమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న యజమానులతో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈ నెల 22 వరకు నిర్దేశించిన గ్రామాల కౌంటర్లలో అభ్యంతరాలను రాత పూర్వకంగా తెలుపాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో, నాచుపల్లి, పూడూర్, నమిలికొండ, గౌరాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో భూములు కోల్పోతున్న వారి జాబితా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ గ్రామ సభలో తహసీల్దార్ రవికాంత్, డిప్యూటీ తహసీలార్ క్రిష్ణ, రెవెన్యూ పరిశీలకుడు రవి, రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కుల సంఘ భవనాలకు ప్రొసీడింగ్స్ అందజేత



భూపతిపూర్ ముదిరాజ్ సంఘానికి ప్రొసీడింగ్స్ అందజేస్తున్న బోగ శ్రావణి

రాయికల్, జనవరి 20: మండలంలోని కిష్టంపేట గ్రామంలో మున్నూరుకాపు కుల సంఘ భవన నిర్మాణానికి, భూపతిపూర్ గ్రామంలో ముదిరాజ్ కుల సంఘ భవనానికి, ఇటిక్యాల గ్రామంలో గుడేటి రెడ్డి సంఘ భవనానికి, అలూరు గ్రామంలో మున్నూరుకాపు, రెడ్డి కుల సంఘ భవనాలకు మంజూరైన ప్రొసీడింగ్స్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి కుల సంఘ సభ్యులకు అందజేశారు. ఈ ప్రొసీడింగ్ కాపీని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి ఎంపీ ల్యాడ్స్ నుంచి మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు, నల్లాల శేఖర్, మెక్కొండ రాంరెడ్డి, నల్లాల మల్లారెడ్డి, రాజశేఖర్, లక్ష్మరెడ్డి, శేఖర్, మెక్కొండ గంగమల్లు, పీఏసీఎస్ చైర్మన్ మహిపతి రెడ్డి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజాత, ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపునూరి శ్రీనివాస్, జితేందర్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, రాము, వెంకటేష్, మున్నూరుకాపు, ముదిరాజ్ కుల సంఘ పెద్దలు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

●అయోధ్య రామమందిరం ప్రతిష్ఠ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు మండలంలోని భూతిపూర్ గ్రామంలో స్వచ్ఛ తీర్థ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఆలయ చైర్మన్ సంకోచి మహేష్, బూత్ అధ్యక్షులు రాము, వెంకటేష్, రాజం పాల్గొన్నారు.

లిఫ్ట్ ఏర్పాటు చేసి చెరువులను నింపాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మద్దుట్ల వాసులు

మల్యాల, జనవరి 20: మండలంలోని మద్దుట్ల పరిధిలో గల కొత్తచెరువు, గుడికుంట, చెరువులను నింపడానికి గాను లిఫ్ట్ ఏర్పాటు చేయాలని మద్దుట్లకు చెందిన పలువురు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కోరారు. ఆయా చెరువుల కింద సుమారు 1500 ఎకరాల సాగు భూములు ఉన్నాయని పక్కనే వరదకాలువ ఉన్నప్పటికీ ప్రయోజనం లేదని వివరించారు. వరదకాలువ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేస్తే ఇక్కడే కాకుండా రాంపూర్, గొర్రెగుండం, నూకపల్లి, ఓగులాపూర్, గొల్లపల్లి, రామన్నపేట తదితర గ్రామాల పరిధిలోనూ భూగర్భ జలాలు వృద్ధి చెంది మరిన్ని వందల ఎకరాల్లో సాగుకు యోగ్యంగా మారుతుందని తెలిపారు.

ఈ మేరకు వినతి పత్రం అందజేసి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించినట్లు మద్దుట్ల వాసులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కట్ట రాజేందర్, సాయి కిరణ్, ముద్దసాని అజయ్ తదితరులు ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



కుమ్మరిపెల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్

రాయికల్, జనవరి 20: తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందిస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. రాయికల్ మండలంలోని కుర్మపల్లి, ఒడ్డెలింగాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్‌లతో కలిసి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి పేదవారికి దరి చేరుతుందని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతామని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీసీ సంధ్యారాణిసురేందర్ నాయక్, జడ్పీటీసీ అశ్విని జాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు కోల శ్రీనివాస్, సర్పంచులు మ్యాకల సుమలత, పాలకుర్తి రవి, ఎంపీటీసీలు మోర విజయలక్ష్మి, వెంకటేష్, స్వప్న, ఉప సర్పంచులు పుల్ల మల్లేశం, సాయిలు, పీఏసీఎస్ చైర్మన్ రాజలింగం, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, మండల కో ఆప్షన్ సభ్యుడు ముఖీద్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, రాయికల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవిఅచ్యుత్ రావు, ఈఈ రహమాన్, డీఈ మిలింద్ తదితరులు పాల్గొన్నారు.

●మొదటిసారి రాయికల్ పట్టణానికి వచ్చిన ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు రాయికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ పోతే ఫిర్యాదు చేయాలి

జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు



పోగొట్టుకున్న ఫోన్‌ను అందజేస్తున్న అదనపు ఎస్పీ

జగిత్యాల టౌన్, జనవరి 20 :సెల్ ఫోన్ పోతే ఆందోళన చెందవద్దని సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు అన్నారు. జిల్లాలో గత కొన్ని రోజులుగా పోగొట్టుకున్న, చోరికి గురైన 32 సెల్ పోన్లను పోలీసులు స్వాధీనం చేసుకుని బాధితులకు అదనపు ఎస్పీ చేతుల మీదుగా శనివారం అందజేశారు. అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ చోరికి గురైన ఫోన్లను త్వరితగతిన గుర్తించేందుకు గాను సీఈఐ ఆర్ అనే వెబ్‌సైట్‌ను పోలీస్ శాఖ రపొందించి ఫిర్యాదు దారుల వివరాలను నమోదు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 198 సెల్ ఫోన్లు రికవరి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వర్ రావు, ఆర్ఐ జానిమియా. ఆర్ఎస్సైలు దినేష్, కృష్ణ ఉన్నారు.

'కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి'



బతికెపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న బీజేపీ నాయకులు, అధికారులు

పెగడపల్లి, జనవరి 20 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా వినియోగించుకోవాలని బీజేపీ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. మండలంలోని బతికెపల్లిలో శనివారం భారతీయ జనతాపార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి మాట్లాడుతూ ప్రధాని మోదీ నేతృత్వంలో ఎన్నో సంస్కరణల ద్వారా దేశాన్ని అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చింతకింది అనసూర్య, ఎంపీడీవో జె.పుల్లయ్య, పార్టీ నాయకులు పెంట నరేందర్, చింతకింది కిషోర్, మన్నె రమేష్, బాపురెడ్డి, ఎస్‌బిఐ అసిస్టెంట్ మేనేజర్ రమేష్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సురెందర్, బ్యాంక్ మిత్ర రజిత , అంగన్‌వాడీ టీచర్లు ఎలగొండ శైలజ, రమాదేవి, మణెమ్మ, జమున, రత్నమాల పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండలంలోని నర్సింహులపల్లి గ్రామంలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామ సభలను అధికారులు నిర్వహిం చారు. ఈ గ్రామ సభలలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సీ మధుసూధన్ వేర్వేరుగా మాట్లాడారు. ఈ గ్రామ సభలో సర్పంచు ఏగుర్ల తిరుపతి, కార్యదర్శి శరత్‌చంద్ర, పోస్టల్ అధికారి శారద, హెల్త్ సూపర్‌వైజర్ అలివేలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

భీమారం: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని భీమారం సర్పంచ్ చెక్కపెల్లి అరుణ అన్నారు. భీమారం మండల కేంద్రంలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, ఎంపీటీసీ అర్జున్, కార్యదర్శి లక్ష్మీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: మండలంలోని రాపెల్లి గ్రామంలో శనివారం వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, నాయకులు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ నల్ల శ్యామ్, ఉప సర్పంచ్ సత్యం రావు, నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శుద్ధి కార్యక్రమాలు

ధర్మపురి, జనవరి 20: ధర్మపురి పట్టణంలోని శ్రీ అక్కపెల్లి రాజరాజేశ్వర స్వామి, మండలంలోని జైనా గ్రామంలో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాల్లో శుద్ధి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వచ్ఛ తీర్థ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్ఎస్ ఎస్, బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలు ఉదయం ఆయా ఆలయాల్లో బూజు దులిపి, నీరుతో కడిగి పరిసర ప్రాంతాల్లో గల చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సంగెపు గంగారం, పట్టణ అధ్యక్షులు బెజ్జారపు లవణ్, ప్రధాన కార్యదర్శి తిరుమన్‌దాసు సత్యనారాయణ, ఆర్ఎస్ఎస్ ఖండ సేవ ప్రముఖ్ అల్లె రాజేశం, కిసాన్ మోర్చా కార్యదర్శి కిషన్, రామదాసు, సురేందర్, మూర్తి, మల్లేష్, రాజన్న పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు

జగిత్యాలరూరల్, జనవరి 20 : జగిత్యాల రూరల్ మండలం లోని పొలాస వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై ఎస్సై సధాకర్ కేసు నమోదు చేశారు. జగిత్యాలలోని అరవిం ద్‌నగర్‌కు చెందిన తుంగనపల్లి ప్రణయ్ అనే వ్యక్తి తన ద్విచక్రవాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి ఒకరి మృతితో పాటు ముగ్గురికి గాయాలవ్వడానికి కారణమైనట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

రాయికల్, జనవరి 20: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ తిరుపాల్ నాయక్ అన్నారు. రాయికల్ పట్టణంలోని అంగడి బజార్‌లో శనివారం వికసత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వివిధ పథకాల గురించి ఎల్ఈసీ స్క్రీన్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు వివరించారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకట్, మెడికల్ ఆఫీసర్, ఫీల్డ్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ఆర్‌పీలు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరామ దీక్షాపరుల శోభాయాత్ర

జగిత్యాల టౌన్, జనవరి 20 : జిల్లా కేంద్రంలో శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీరామ మాల దీక్షా పరులు శోభాయాత్ర నిర్వహించారు. ధరూర్ క్యాంపు కోదండ రామాలయం నుంచి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భక్తులు శోభాయాత్ర నిర్వహించగా భక్తులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు ముదుగంటి రవీందర్ రెడ్డి దంపతులు శోభాయత్రకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు ఏసీఎస్ రాజు, నాయకులు కాశీనాథం, అరుణ్ కుమార్, లక్ష్మీనారాయణ, నరేష్, సంతోష్, అనీల్, శ్రీనివాస్, బిట్టు, శంకర్ ఉన్నారు. అలాగే అయోధ్యలో నిర్వహించనున్న బాల రాముని విగ్రహా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి జిల్లా కేంద్రంలోపి అరవింద్ నగర్‌కు చెందిన రాజు. ప్రదీప్, వర్షిత్, నవదీప్ అనే యువకులు బైక్ యాత్రను చేపట్టగా అభయాంజనేయ ఆలయ నిర్వాహకులు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అలాగే పట్టణానికి చెందిన పలువురు భక్తులు సేకరించిన తలంబ్రాలను అయోధ్యకు తీసుకవెళ్లారు.



శోభాయాత్రలో పాల్గొన్న సేవా సమితి సభ్యులు

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MOHAMMED SALAUDDIN S/O MOHAMMED FAQURODDIN. R/O.H.NO. 9-5-74/1, SAPTHAGIRI COLONY, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS " M D SALAUDDEEN " S/O FAQURODDIN.
AJK-14839

NEW SOFA MANUFACTURE

★ ALL TYPES OF SOFA SALES & REPAIR, VELVET CLOTH, REXIN FOAM, FLOORING MAT, PU FOAM, EPE FOAM AND HOSPITAL MATRESS AVAILABLE. FANCY REXIN HOUSE, SIKHWADI, KNR. 98492 62752, 90008 88703
AJK-158965

ప్లాట్లు అమ్మబడును


సిరిసిల్ల టౌన్, సిద్దిపేట బైపాస్ రోడ్‌లో 30, 60 ఫీట్ల రోడ్లతో DTCP RERA అఫ్రూవ్డ్ వెంచర్ ప్లాట్లు అమ్మబడును. సంప్ర : డా॥ ఇమాద్ ఉద్దీన్ అహ్మద్ ఫోన్ : 99596 5 9393
AJK- 14792

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి



PVR INOX: CYBERABAD INORBIT MALL - CYBERABAD | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | ATRIUM MALL - GACHIBOWLI | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA |

Cinepolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL

AMB CINEMAS GACHHIBOWLI

PRASADS MULTIPLEX NTR GARDENS


BALANAGAR | CHANDANAGAR

PLATINUM GACHHIBOWLI | AMEERPET

MOVIE MAX AMR MALL - MOULALI | TIVOLI SECUNDERABAD

PVR S2 CINEMAS (Warangal) | INOX ORCHID MALL (Gulbarga) | INDRA CINEMAS SAPNA MALL (Bidar) | MIRAJ CINEMAS (Raichur).

SANKRANTI KING విజయవంతమైన 2వ వారం




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ వైష్ణవి - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | ఏంజెలా సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినిమాస్ - బాలానగర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి | సినిమాస్ - చందానగర్
అట్రియమ్ - గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎస్2 నోము - మల్లాపూర్ | రాఘవేంద్ర - మల్కాజిగిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ | మూవీటైమ్ - అమీర్‌పేట్
జిఎస్ఎమ్ - మదీనగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | టివోలి - సికింద్రాబాద్
అశోక మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి | షా ఘౌస్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్

BLOCKBUSTER విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ACTION PACKED EMOTIONAL ENTERTAINER విజయవంతమైన 2వ వారం



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

కాపర్ వైర్ చోరీ


మెట్‌పల్లి రూరల్, జనవరి, 20: సత్తక్కపల్లి గ్రామ శివారులోని వరుద కాలువ వెంట ఉన్న వ్యవసాయం పొలాల్లోని మోటర్ల నుంచి కాపర్ వైర్ చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. శనివారం గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ పొలాలకు నీరు పెట్టడానికి రైతులు వెళ్లగా మోటర్ల నుంచి కాపర్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

GLOBAL CINEMAS LLP

మొగి పురుగును నివారించాలి

శంకరపట్నం, జనవరి 20: వరి పంటకు మొగి పురుగు ఆశించకుండా రైతులు నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి రాచకొండ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కొత్తగట్టు గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట పీలక దశలో ఉందన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో ముగిపురుగు లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. మొగి పురుగు ఆశించకుండా కార్టప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎనిమిది కిలోలు ఒక ఎకరానికి వేసుకోవాలని చెప్పారు. చిరు పొట్ట దశలో వరిలో లిం గాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని పురుగుల ఉధృతిని గమనించాలని సూచించారు.

చిగురుమామిడి: రైతులు అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయాదికారి కేతిరి రంజిత్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని వరి పంటను ఆయన పరిశీలించారు. కాండం తొలుచుపరుగ నివారణకు రైతులకు సూచనలు చేశారు. ఎలాంటి అనుమానాలు ఉన్నా రైతులు అధికారలను సంప్రదించాలని కోరారు.

రాష్ట్రస్థాయి విజ్ఞాన మేళాకు ఎంపిక

చొప్పదండి, జనవరి 20: మండలంలోని రుక్మాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి పిరిశెట్టి హర్షవల్లిక రాష్ట్రస్థాయి విజ్ఞాన మేళాకు ఎంపికయింది. ఇటీవల కరీంనగర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి వర్చువల్ విజ్ఞానశాస్త్ర మేళాలో స్మార్ట్ రోటీ మేక్ యూజింగ్ సోలార్ ఎనర్జీ అనే ఎగ్జిబిట్‌ను హర్షవల్లిక ప్రదర్శించింది. ఈ ఎగ్జిబిట్ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శనగా ఎంపికయింది. ఈ మేరకు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యా యుడు బి రఘుకిశోర్, సైన్స్ ఉపాధ్యాయురాలు గట్టు శ్రీవాణితోపాటు ఉపాధ్యాయ బృందం ఆమెను అభినందించారు.

SENSATIONAL HIT నేడే చూడండి



సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.00 PM | ప్రసాద్స్ సత్వ - కవాడిగూడ 10.30 AM
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.05 PM | 1.05 PM
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50 PM | 10.30 AM
గలేరియా - పంజాగుట్ట 1.45 PM | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00 PM
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.45 PM | 4.25 PM
పివిఆర్ - ముసారాంబాగ్ 7.40 PM | 10.50 AM
ఎస్2 నోము - మల్లాపూర్ 3.20 PM | 10.30 PM
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.05 PM | 1.15 PM

SRI PR MOVIES THRO PVR CINEMAS

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333



సప్తగిరి 70 - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ | సంధ్య 70 - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ | మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | భ్రమరాంబ 70ఎంఎం - బోడుప్పల్ | కుమార్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్ | శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | అలంకార్ (ప్రతాప్) - లింగంపల్లి
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ | ఈశ్వర్ 70 - అత్తాపూర్ | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | శివశక్తి 70 ఎంఎం - కాప్రా | తార్నాక 70 - ఇసినెలి | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శ్రీ సాయిరాం 70 - మల్కాజిగిరి | BR హైటెక్ - మాదాపూర్ | ప్రష్ప 70 ఎంఎం - కాటేదాన్
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | శ్రీరమణ గోల్డ్ - అంబర్‌పేట్ | విమల్ 70 ఎ/సి - బాలానగర్ | ఆరాధన 70 - తార్నాక
VLS శ్రీదేవి 70 - చిలకలగూడ

వేర్వేరు చోట్ల ముగ్గురి ఆత్మహత్య


ప్రభాకర్(ఫైల్)

పాలకుర్తి, జనవరి 20: కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో వేర్వేరు చోట్ల ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పాలకుర్తి మండలం పరిధిలోని ఈసాల తక్కళ్లపల్లిలో శుక్రవారం రాత్రి వొడ్నాల ప్రభాకర్(40) అనే లారీ డ్రైవర్ ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య లావణ్య ఈనెల 11న సంక్రాంతి పండుగకు తల్లిగారింటికి దట్నూర్ వెళ్లింది. అప్పటినుంచి ప్రభాకర్ తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి 9 గంటలకు తండ్రి వొడ్నాల కిష్టస్వామి, తల్లి కమలతో కలిసి భోజనం చేసి నిద్రపోయారు. శనివారం తెల్లవారుజామున మూత్ర విసర్జన కోసం బయటకు వచ్చి కుమారుడి గదివైపు చూడగా ఉరేసుకొని ఆత్మహత్య కనిపించాడు. ఈ మేరకు బసంత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ప్రభాకర్‌కు ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లు బంధువులు పేర్కొన్నారు. మృతుడికి కుమార్తె అక్షిత ఉన్నది.

కడుపు నొప్పి భరించలేక తాపీ మేస్త్రి..

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 20: గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగిరెడ్డిపల్లె గ్రామంలో శనివారం రాత్రి జూల సతీష్(35) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాపీ మేస్త్రీగా పనిచేస్తున్న సతీష్ మద్యానికి అలవాటుపడ్డాడు. నాలుగు నెలలుగా తరచూ కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో కడపునొప్పికి వైద్య పరీక్షలు చేయించుకోగా, మద్యం మానివేయాలని వైద్యులు సతీష్‌కు సూచించారు. చికిత్స తీసుకున్న తర్వాత కూడా మద్యం సేవిస్తూ ఉండేవాడని పోలీసులు తెలిపారు. సతీష్ భార్య సుమలత సంక్రాంతి పండుగకు ఇద్దరు పిల్లలతో సహా పుట్టింటికి వెళ్ళింది. శుక్రవారం రాత్రి తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో భార్యకు ఫోన్ చేసి చెప్పాడు. శనివారం తెల్లవారు జామున ఇంటి ఆవరణలో షెడ్డుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడి భార్య సుమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ వేణుగోపాల్ తెలిపారు.

అనారోగ్యంతో వృద్ధుడు..

తిమ్మాపూర్, జనవరి 20: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్‌లో ఓ వృద్ధుడు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎల్ఎండీ ఎస్సై చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. అలుగునూర్‌కి చెందిన దండు మల్లయ్య (90) భార్య చాలా రోజుల క్రితం మృతి చెందింది. దీంతో మల్లయ్య తన పెద్ద కూతురి ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఇటీవల దండు మల్లయ్య కాలుకు ఇన్ఫెక్షన్ వచ్చింది. దీంతో కరీంనగర్‌లోని ప్రభుత్వ అసుపత్రిలో ఆపరేషన్ చేయించారు. పూర్తి స్థాయిలో నయం కాకపోవడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. మృతుడి కూతురి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విధులకు ఆటంకం కల్పించిన వ్యక్తిపై కేసు నమోదు

ఓదెల, జనవరి 20 : మండలంలోని ఇందుర్తికి చెందిన కంకణాల పవన్‌రెడ్డిపై శనివారం కేసు నమోదు చేసినట్లు పొత్కపల్లి ఎస్సై శ్రీధర్ తెలిపారు. పొత్కపల్లి విద్యుత్ ఏఈ రాజమల్లు విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆటంకం కల్పించి, దౌర్జన్యం చేశాడని ఏఈ ఫిర్యాదు చేశారని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ దివ్యాంగుడి మృతి

వీర్నపల్లి, జనవరి 20: ఆర్థిక ఇబ్బందులు తాళలేక కుటుంబ పోషణ భారమై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన వీర్నపల్లి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన జక్కుల లింబాద్రి(36) అనే దివ్యాంగుడు కూరగాయలు అమ్ముతూ కుటుంబా న్ని పోషిస్తున్నాడు. కుటుంబ పోషణ భారమై ఈనెల 18న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేట లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. తల్లి ఎల్లవ్వ ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. లింబాద్రికి భార్య సరిత, ముగ్గురు కూతుర్లు రుత్విక(7), నిహారిక(5), సాన్విక(3) ఉన్నారు.

గ్రూప్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తు గడువు పొడిగింపు

గణేశ్‌నగర్, జనవరి 20: బీసీ స్టడీసర్కిల్‌లో గ్రూప్స్-1,2,3,4, ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణ దరఖాస్తుల గడువును ఈనెల 24 వరకు పొడిగించినట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వెబ్‌సైట్ bcstudycircle.cgg.gov.inలో ఈ నెల 24 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిగ్రీ అర్హత కలిగిన ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం రూ.5లక్షలకు మించరాదన్నారు. దరఖాస్తుతో పాటు ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ, లేటెస్ట్, కుల, ఆదాయ ధ్రువపత్రాలు ఆధార్‌కార్డ్, ఫొటోలను ఆన్లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థుల ఎంపిక రిజర్వేషన్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని అన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్‌నంబర్ 0878-2268686లో, బీసీ స్టడీ సర్కిల్ నూతన భవనం, కరీంనగర్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

రేపు ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 20: జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-14, 17 బాల బాలికల వెయిట్ లిఫ్టింగ్ పోటీలను నిర్వహించనున్నారు. కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి ఈ పోటీలను నిర్వహిస్తామని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పి శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, పెద్దపల్లి, జిల్లాల క్రీడాకారులు పాల్గొనుటకు అర్హులని తెలిపారు. క్రీడాకారులు ఫొటోతో కూడిన అర్హత ఫారంతో స్టడీ సర్టిఫికెట్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్ గత సంవత్సర మార్కుల జాబితాతో హాజరు కావాలని సూచించారు.

మాజీ మంత్రి ఆవిష్కరించిన శిలాఫలకం తొలగింపు


శిలాఫలకం తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

మల్యాల, జనవరి 20: గతేడాది క్రితం అప్పటి రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించిన శిలాఫకాన్ని మల్యాల గ్రామ పంచాయితీ సిబ్బం ది తొలగించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ.2 కోట్లతో మల్యాల-పెగడపల్లి డబుల్‌రోడ్డు పనులు చేపట్టగా గత ఫిబ్రవరి 25న మల్యాల బ్లాక్ చౌరస్తా వద్ద శిలాఫలకాన్ని అప్పటి మంత్రి ఈశ్వర్ ఆవిష్కరించి పనులు ప్రారంభించారు. తాజాగా దాన్ని కూల్చివేయడం విమర్శలకు దారి తీసింది.

అసంపూర్తిగా రోడ్డు పనులు


మానకొండూర్-అన్నారం గ్రామాల మధ్య పూర్తి కాని రోడ్డు

మానకొండూర్, జనవరి 20: మానకొండూర్ నుంచి జమ్మికుంట వరకు చేపట్టిన రోడ్డు పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఐదేళ్ల క్రితం రూ. 70కోట్లతో డబుల్ రోడ్డు పనులు చేపట్టారు. కాగా మండలంలోని మానకొండూర్-అన్నారం గ్రామాల మధ్య అసంపూర్తిగా ఉండడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జమ్మికుంట నుంచి వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణం పూర్తయింది. మండలంలోని పచ్చునూర్ నుంచి మానకొండూర్ వరకు పనులు నిలిచిపోయాయి. దీంతో పాటు ఆయా గ్రామాలలో డ్రేనేజీల నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాలేదు. మానకొండూర్ నుంచి పచ్చునూర్ వరకు 16కిలో మీటర్ల దూరం ఉంటుంది. ఈ పరిధిలో 8 కల్వర్టులు, రోడ్డు డ్యాంల నిర్మాణం చేపట్టాల్సి ఉన్నా ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. తారురోడ్డు లేని ప్రదేశంలో బస్సులు, లారీలు వెళ్తున్న సమయంలో దుమ్ము లేస్తోంది. దీంతో వెనుక వచ్చే ద్విచక్రవాహనదారులు కళ్లల్లో దుమ్ము పడుతుండ డంతో ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దీనిపై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తి చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

శ్రీరాముడి దర్శనానికి మూడు ప్రత్యేక రైళ్లు

- సికింద్రాబాద్, కాజీపేట, జాల్నా నుంచి అయోధ్యకు..
- ఈనెలాఖరు నుంచి ప్రారంభం
- త్వరలో రిజర్వేషన్ల ప్రక్రియ
- పెద్దపల్లి, రామగుండం, కరీంనగర్ స్టేషన్లలో హాల్టింగ్

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)



అయోధ్యలోని రామాలయంలో ఈనెల 22న బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ అనంతరం రామభక్తులు అయోధ్యను సందర్శించేందుకు వీలుగా దక్షిణ మధ్య రైల్వే నెల రోజుల పాటు మూడు ప్రత్యేక రైళ్లను ఉమ్మడి కరీంనగర్ జిల్లా మీదుగా నడపనున్నది. సికింద్రాబాద్, కాజీపే ట, మహారాష్ట్ర జాల్నా నుంచి రైళ్లను నడపనున్నది. సికింద్రా బాద్, కాజేపట నుంచి నడిచే రైళ్లు పెద్దపల్లి జంక్షన్, రామగుండం రైల్వే స్టేషన్లలో ఆగనుండగా, జాల్నా నుంచి వచ్చే రైలు కరీంనగర్ స్టేషన్, పెద్దపల్లి జంక్షన్, రామగుండం స్టేషన్లలో ఆగనున్నాయి. ఈనెల 29 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు ఒకటి, రెండు రోజుల్లో ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు రిజర్వేషన్ చేయించుకునే ప్రక్రియ ప్రారంభం కానున్నది. నెలరోజుల పాటు నడవనున్న ఈ ప్రత్యేక రైళ్ల ద్వారా అయోధ్య రామ మందిరానికి వెళ్లి ఆ జగదభి రాముడ్ని దర్శించుకునే అవకాశాన్ని దక్షిణ మధ్య రైల్వే అధికారులు కల్పించారు. ఈ రైళ్లు నెల రోజుల పాటే నడుస్తాయా, ఆ తర్వాత కొనసాగిస్తారా అనే విషయం తెలియదు. మూడు ప్రత్యేక రైళ్లు దాదాపుగా ఒకే సమయంలో ప్రారం భంకానున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లను నడిపించడం వల్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు అయోధ్యకు వెళ్లేందుకు సౌకర్యంగా ఉండనున్నది.

● సికింద్రాబాద్ నుంచి..

రైలు నంబరు 07221 సికింద్రాబాద్ నుంచి అయోధ్య ధాం జంక్షన్‌కు ఎగువ మార్గంలో ఈనెల 29వ తేదీ నుంచి వచ్చేనెల 29వ తేదీ వరకు నడవనున్నది. జనవరి 29, 31, ఫిబ్రవరి 2, 5, 7, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29 తేదీల్లో సాయంత్రం 4:45 గంటలకు సికింద్రాబాద్ జంక్షన్‌లో బయలుదేరి కాజీపేట జంక్షన్‌కు 6:20 నిమిషాలకు, పెద్దపల్లి జంక్షన్‌కు రాత్రి 7:38 గంటలకు, రామగుండంకు రాత్రి 8 గంటలకు రానున్నది. మరుసటి రోజంతా ప్రయాణించి ఆ తర్వాత తెల్లవారు జామున 3:30 గంటలకు అయోధ్య జంక్షన్‌కు చేరుకుంటుంది. ఒకటిన్నర రోజు ఈ రైలు నడవనున్నది. ఈ ప్రత్యేక రైలు నంబరు 07222 అయోధ్య ధాం రైల్వే జంక్షన్ నుంచి సికింద్రాబాద్ జంక్షన్‌కు దిగువ మార్గంలో ఫిబ్రవరి 1, 3, 5, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 28 తేదీల్లో, మార్చి 1, 3 తేదీల్లో ఈ రైళ్లు నడవనున్నాయి. అయోధ్య నుంచి మధ్యాహ్నం 2:20 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 10:30 గంటలకు సికింద్రాబాద్ జంక్షన్‌కు చేరుకోనున్నది. అయోధ్య నుంచి వచ్చేటప్పుడు రామగుండంకు సాయంత్రం 6:30 గంటలకు, పెద్దపల్లి జంక్షన్‌కు రాత్రి 7 గంటలకు, కాజీపేట జంక్షన్‌కు రాత్రి 8:08 గంటలకు చేరుకోనున్నది. ఈ ప్రత్యేక రైలులో 20 స్లీపర్ కోచ్ బోగీలు, 2 సాధారణ బోగీలు ఉండనున్నాయి.

● కాజీపేట నుంచి..

రైలు నంబరు 07223 కాజేపేట జంక్షన్ నుంచి అయోధ్య ధాం రైల్వే జంక్షన్‌కు ఎగువ మార్గంలో ఈనెల 30వ తేదీ నుంచి వచ్చేనెల 28వ తేదీ వరకు ప్రత్యేక రైలు నడవనున్నది. వారంలో మూడు రోజులు మొత్తం 15 ట్రిప్పులు ఈ రైలు నడుస్తుంది. జనవరి 30వ తేదీ ఆరంభమయ్యే ఈ రైలు ఫిబ్రవరి 1, 3, 6, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 28 తేదీలలో కాజీపేట నుంచి సాయంత్రం 6:20 గంటలకు బయలుదేరనున్నది. పెద్దపల్లి జంక్షన్‌కు రాత్రి 7:38 గంటలకు, రామగుండంకు రాత్రి 8 గంటలకు రానున్నది. ఒక రోజు ప్రయాణం తర్వాత మరుసటి రోజు తెల్లవారుజామున 3:35 గంటలకు అయోధ్య ధాం జంక్షన్‌కు చేరుకోనున్నది. ఇదే రైలు నంబరు 07224 దిగువ మార్గంలో ఫిబ్రవరి 2, 4, 6, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29, మార్చి 2వ తేదీల్లో ఈ ప్రత్యేక రైలు నడవనున్నది. అయోధ్య నుంచి మధ్యాహ్నా 2:20 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 9 గంటలకు కాజీపేట జంక్షన్‌కు చేరుకోనున్నది. ఈ రైలు వచ్చేటప్పుడు రామగుండంకు సాయంత్రం 6:30 గంటలకు, పెద్దపల్లి జంక్షన్‌కు రాత్రి 7 గంటలకు రానున్నది. ఈ ప్రత్యేక రైలులో 20 స్లీపర్ కోచ్ బోగీలు, 2 సాధారణ బోగీలు ఉండనున్నాయి.

● జాల్నా మీదుగా..

రైలు నంబరు 07649 మహారాష్ట్రలోని జాల్నా నుంచి అయోధ్య ధాం జంక్షన్‌కు వయా పర్బని, పూర్ణా, నాందేడ్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, బల్లార్షా మీదుగా ఎగువ మార్గంలో నడవనున్నది. ఈ రైలు వచ్చేనెల 4వ తేదీన ఉదయం 9:30 గంటలకు జాల్నా రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరి బాసర రైల్వేస్టేషన్‌కు మధ్యాహ్నం 3:15 గంటలకు, నిజామాబాద్ జంక్షన్‌కు సాయంత్రం 4 గంటలకు, కోరుట్లకు 5:18 గంటలకు, లింగంపేట్ జగిత్యాలకు 5:50 గంటలకు, కరీంనగర్ రైల్వే స్టేషన్‌కు 6:45 గంటలకు, పెద్దపల్లి జంక్షన్‌కు రాత్రి 7:35 గంటలకు, రామగుండంకు రాత్రి 8 గంటలకు చేరుకోనున్నది. అక్కడి నుంచి ఒక రోజు ప్రయాణం తర్వాత మరుసటి రోజు తెల్లవారుజామున 3:35 గంటలకు అయోధ్య ధాం జంక్షనుకు చేరుకున్నది.

దిగువ మార్గంలో రైలు సంఖ్య 07650 అయోధ్య ధాం జంక్షన్ నుంచి జాల్నాకు ఫిబ్రవరి 6వ తేదీన మధ్యాహ్నం 2:20 గంటలకు బయలుదేరి ఒక రోజు ప్రయాణం తర్వాత ఉదయం 6 గంటలకు జాల్నా రైల్వే స్టేషన్‌కు చేరుకోనున్నది. ఈ రైలు అయోధ్య ధాం నుంచి వచ్చేటప్పుడు రామగుండంకు రాత్రి 7:25 గంటలకు, పెద్దపల్లి జంక్షన్‌కు రాత్రి 7:55 గంటలకు, కరీంనగర్ రైల్వేస్టేషన్‌కు 8:35 గంటలకు, లింగంపేట్ జగిత్యాల రైల్వే స్టేషన్‌కు రాత్రి 9:20 గంటలకు, కోరుట్ల రైల్వేస్టేషన్‌కు 9:50 గంటలకు, నిజామాబాద్ జంక్షన్‌కు రాత్రి 11:10 గంటలకు, బాసర రైల్వే స్టేషన్‌కు 11:53 గంటలకు చేరుకోనున్నది. ఉదయం 6 గంటలకు జాల్నా రైల్వేస్టేషన్‌కు చేరుకోనున్నది. ఈ ప్రత్యేక రైలులో 20 స్లీపర్ కోచ్ బోగీలు, 2 సాధారణ బోగీలు ఉండనున్నాయి.

ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ


నరసింహుడి ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

ధర్మపురి, జనవరి 20: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం వరకు క్షేత్రానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. గోదావరి నదిలో స్నానాలు ఆచరించి అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. అభిషేకాది పూజలు, కుంకుమ అర్చనలు, నిత్య కళ్యాణం పూజలు చేయించారు. యమధర్మరాజు ఆలయం వద్ద భక్తులు గండ దీపంలో నూనె పోసి భక్తి శ్రద్దలతో పూజించారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ వేద మంత్రోచ్చరణల మధ్య అర్చకులు నిత్య పూజలు అభిషే కాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలు భక్తి గీతాలతో ప్రతి ధ్వనించాయి. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

● కొనసాగుతున్న వేద పారాయణం, హవనం

ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో సంపూర్ణ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణం, సంపూర్ణ రుగ్వేద హవనం, సంపూర్ణ సామవేద పారాయణం కార్యక్రమాలు మూడవ రోజు శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భాగంగా మూడో రోజు వేదపండితులు ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన హోమం కార్యక్రమంలో విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

బుగ్గారం గ్రామ సర్పంచ్ సస్పెన్షన్

బుగ్గారం జనవరి 20: బుగ్గారం గ్రామ సర్పంచ్ సుమలతను సస్పెండ్ చేస్తు జిల్లా పంచాయితీరాజ్ అధికారి దేవరాజు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బుగ్గారం గ్రామానికి చెందిన చుక్క గంగారెడ్డి బుగ్గారం గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని పలు సార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ సూచనల మేరకు విచారణ చేపట్టారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని నిర్ధారణ కావడంతో సర్పంచ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా పంచాయతీరాజ్ అధికారి దేవరాజు తెలిపారు.

'నవోదయ' ప్రవేశ పరీక్ష ప్రశాంతం

చొప్పదండి, జనవరి 20: నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశానికి శనివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జాతీయస్థాయిలో సీబీఎస్ఈ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 36 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 7,105 మంది విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా 73 శాతం మేరకు 5,226 మంది పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. 1,879 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. ఎలాంటి సంఘ టనలు లేకుండా పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఆమె తెలిపారు.

కొండగట్టులో బారులు తీరిన భక్తులు


క్యూలైన్‌లో వెళ్తున్న భక్తులు

మల్యాల, జనవరి 20: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానం శనివారం భక్తులతో పోటెత్తింది. వేలాదిగా భక్తులు వేకువజాము నుంచే స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. ఆలయంలో అంజన్న ను దర్శించుకున్న అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారికీ మొక్కులు తీర్చుకున్నారు. దాదాపు ఇరవై వేలకు పైగా భక్తులు అంజన్నను దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు. భక్తుల రద్దీ రోజంతా కొనసాగింది. వందలాది వాహనాలతో ఘాట్‌రోడ్డు, బొజ్జపోతన పరిసరాలు నిండిపోయాయి.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గంగాధర, జనవరి 20: గంగాధర మండలం ఇస్లాంపూర్‌లో శుక్రవారం అర్ధరా త్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్(ఏపీ36వై1621)ను పట్టుకున్నట్లు ఎస్సై అభిలాష్ తెలిపారు. గ్రామంలోని వాగు నుంచి అనుమతులు లేకుండా ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి



గుండిలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి ప్రతిమ

రామడుగు, జనవరి 20: విద్యార్థు లు చిన్నతనం నుంచే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని క్రమశిక్షణతో చదవాలని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయాధికారి ప్రతిమ అన్నారు. మండలంలోని గుండి గ్రామంలో న్యాయవాది గుమ్మడి ప్రశాంత్, అక్షర హైస్కూల్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలంటే తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మార్గాలను అనుసరించి ముందుకు సాగాలని సూచించారు. సామాజిక మాధ్యమాల కు దూరంగా ఉండాలని చెప్పారు. వాటి వల్ల జీవితంలో విలువైన సమయం వృథా అయిపోతుందని అన్నారు. గృహహింస, వరకట్నం, ఆన్‌లైన్ నేరాలపైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆడపిల్లలు సామాజిక మాధ్య మాల్లో ఫొటోలు, వీడియోలను పెట్టకూడదని, ఏదైనా సమస్యలు వస్తే పోలీసులను వెంటనే సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు సెల్‌ఫోన్ లకు బానిస కాకుండా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన అన్ని పాఠశాలల విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కరీంనగర్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్, చొప్పదండి సీఐజి రవిందర్, ఎస్ఐ నేరెళ్ళ రమేష్, అక్షర కరస్పాండెంట్ మునిందర్, సర్పంచ్ మానస ప్రవీణ్, న్యాయవాదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెలుగుల సంస్థకు బకాయిల చీకట్లు

- సిరిసిల్ల సెస్‌కు రూ.714.57 కోట్లు పెండింగ్
- ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రావాల్సిన బకాయిలు రూ. 624.92 కోట్లు
- పవర్‌లూం విద్యుత్ సబ్సిడీ బకాయి రూ. 82.22 కోట్లు


సెస్ ప్రధాన కార్యాలయం

సిరిసిల్ల, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): సహకార రంగంలో దేశంలోనే అగ్రగామిగా పేరొందిన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగానే తయారైంది. గత ప్రభుత్వ హయాం నుంచి బీఆర్ఎస్ అధికార పార్టీకి చెందిన వారే పాలకవర్గంగా ఉన్నారు. దీంతో సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరాల సంఘం (సెస్)కు రావాల్సిన బకాయిలు, సెస్ చెల్లించాల్సిన బకాయిలపై చర్చ లేకుండానే సాగిపోయింది. కొత్త ప్రభుత్వం రావడంతో విద్యుత్ బకాయిల చర్చ ముందుకు వచ్చింది. సెస్ చెల్లించాల్సిన బకాయిలుపై విద్యుత్ సంస్థలు ఒత్తిడి పెంచడంతో సెస్ అధికారులు, పాలకవర్గం బకాయిల వసూలుపై దృష్టి పెట్టింది. ఇదే క్రమంలో సెస్ పరిధిలో ఉన్న సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్లను గురువారం తొలగించారు. అధికారుల హుచీకత్తుతో మళ్లీ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలకు కొత్త ప్రభుత్వంలో మోక్షం లభిస్తుందా? అని వినియోగదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

● 420 సర్వీసులతో..

జిల్లాలో చీకట్లను పారదోలి వెలుగులు నిపండానికి 1970లో 420 సర్వీసులతో ప్రారంభమైన సహకార విద్యుత్ సరఫరా సంఘంలో ప్రస్తుతం 2 లక్షల 70 వేల 545 మంది సభ్యులు ఉన్నారు. గృహ కనెక్షన్లు 1,67,984, వాణిజ్య కనెక్షన్లు 16,974 కనెక్షన్లు, పరిశ్రమల కనెక్షన్లు 1394, పవర్‌లూం కనెక్షన్లు 5635, వ్యవసాయ కనెక్షన్లు 74,391, గ్రామ పంచాయతీ వాటర్ కనెక్షన్లు, విద్యుత్ దీపాల 3118, దేవాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వం కార్యాలయాల కనెక్షన్లతో విద్యుత్ రంగంలోనే ప్రత్యేకతను సాధించిన సెస్‌కు ప్రభుత్వం, వినియోగదారులు, వివిధ సంస్థలు చెల్లించాల్సిన బకాయిలు గుదిబండగా మారాయి. ప్రస్తుతం సెస్‌కు రూ.714.57 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. ఇందులో ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి దాదాపు రూ.624.92 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఇందులో సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు 50 శాతం సబ్సిడీ బకాయిలు రూ.47.07 కోట్లు, దీనికి సర్ చార్జ్‌గా రూ.36.14 కోట్లుతో కలిసి రూ.83.22 కోట్లు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉండగా వీటికి సంబంధించి నీటిసరఫరా, వీధి దీపాలకు సంబంధించి 31 జూన్ 2020 నాటికి రూ.319.52 కోట్లు బకాయిలు పేరుకు పోయాయి. వ్యవసాయ విద్యుత్ సబ్సిడీకి సంబంధించి గత సంవత్సరం మార్చి 31 వరకు రూ.174.04 కోట్ల బకాయిలు ఉన్నాయి. ప్రభుత్వం వీటిని పెండింగ్‌లో ఉంచి పల్లె ప్రగతి, ఆర్థిక సంఘం నిధుల నుంచి విద్యుత్ బకాయిలను చెల్లిస్తూ వస్తోంది. ప్రస్తుతం 2020 ఆగస్టు నుంచి 2023 నవంబరు వరకు రూ.16.76 కోట్లు మళ్లీ పేరకుపోయాయి. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, దేవాలయాలు, 1049 ఉండగా వీటికి సంబంధించి రూ.3.64 కోట్లు బకాయిలు రావాల్సి ఉన్నాయి. జిల్లాలో సెస్ వినియోగదారుల నుంచి వివిధ కనెక్షన్లకు సంబంధించి రూ.77.81 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నా వ్యవసాయ దారుల నుంచి సర్వీస్ రుసుము నుంచి రావాల్సిన బకాయిలు రూ.8.42 కోట్లు రావాల్సి ఉంది. గృహాలకు సంబంధించి రూ.28.76 కోట్లు, కమర్షియల్‌కు సంబంధించి రూ. 9.98 కోట్లు, పరిశ్రమలకు సంబంధించి రూ.8.68 కోట్లు, మరమగ్గాల పరిశ్రమ నుంచి రూ.1.54 కోట్లు బకాయిలు రావాల్సి ఉంది. ఎస్ఎస్ఐ యూనిట్లకు సంబంధించి రూ.18.81 కోట్లు బాకీలు ఉన్నాయి. దీంతోపాటు పల్లె, పట్టణ ప్రగతికి సంబంధించి రూ.21 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి, వినియోగదారుల నుంచి రావాల్సిన బకాయిల వసూలుపై ప్రత్యేక దృష్టి కొనసాగుతున్న క్రమంలో ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనే దానిపై ఆసక్తి నెలకొంది.

21 మంది మందుబాబులకు జైలు శిక్ష

.సిరిసిల్ల క్రైం , జనవరి 20 : మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 21 మందికి జైలు శిక్షతోపాటు జరిమానా, మరో 29 మందికి ఒక్కొక్కరికి. రూ.3వేల చొప్పున జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ శనివారం తీర్పు ఇచ్చారు. రెండు నెలల్లో సిరిసిల్ల పట్టణ పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా 50 మంది మందు బాబులు పట్టుబడ్డారు. వీరికి సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రఘుపతి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. అనంతరం వారిని శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా ఇద్దరికీ మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ 3 వేల జరిమానా, ఏడుగురికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కక్కరికి రూ 3వేల రూపాయల జరిమానా విధించారు. మరో 12 మందికి ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ 3వేల జరిమానా, ఇంకో 29 మందికి ఒక్కొక్కరికి రూ 3వేల చొప్పున జరిమానా విధించినట్లు సిరిసిల్ల టౌన్‌సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడి న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్‌లో వచ్చే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

కులం పేరుతో దూషించిన ఒకరి రిమాండ్

వేములవాడ రూరల్, జనవరి 20: కులం పేరుతో దూషించి దాడి చేసిన వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ నాగేంద్రచారి శనివారం తెలిపారు. డీఎస్పీ నాగేంద్రచారి తెలిపిన వివరాల ప్రకారం నూకలమర్రి గ్రామానికి చెందిన ముడారపు చంద్రయ్య పొలంలో అదే గ్రామానికి చెందిన లిక్కిడి దేవయ్య అనే వ్యక్తికి సంబంధించిన పశువులు మేత మేసాయి. పశువులు మేత మేస్తే తన పంటకు నష్టం జరుగుతందని దేవయ్యను అడుగగా కులంపేరుతో తనను దూషించి కర్రతో దాడి చేసాడని ముడారుపు చంద్రయ్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు విచారణ జరిపి లిక్కిడి దేవయ్యపై అట్రాసిటీ కేసునమోదు చేశామని చెప్పారు. ఈ మేరకు రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.

మైనార్టీ బాలికల పాఠశాల విద్యార్థుల ర్యాలీ

ధర్మపురి, జనవరి 20: ధర్మపురి మండల కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో 2024-25 సంవత్సరానికి గాను నూతన ప్రవేశాల కోసం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాఠశాల నుంచి గాంధీచౌక్, కూరగాయల మార్కెట్ మీదుగా నంది చౌక్ వరకు కొనసాగింది. దారి పొడవుగా విద్యార్థులు అందరు చదవాలి-అందరు ఎదగాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం నంది చౌక్ వద్ద స్టాల్ ఏర్పాటు చేసి మైనార్టీ బాలికల పాఠశాల ద్వారా అందించే విద్యా బోధన సౌకర్యాలు గురించి వివరించారు. వార సంత కావడం వల్ల అనేక మంది ప్రజలు ఈ స్టాల్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఇందారపు నాగసుధ, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫంగస్ వచ్చిన బీర్లను విక్రయిస్తే చర్యలు

ఎక్సైజ్ ఎస్సై జావిద్

మెట్‌పల్లి, జనవరి, 20 : రెస్టారెంట్, వైన్స్‌లలో ఫంగస్ వచ్చిన కాలం చెల్లిన బీర్లు, మద్యాన్ని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై జావిద్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని బ్లూ ఫాక్స్ రెస్టారెంట్‌లోని బీర్లను పరీక్షల కోసం శాంపిల్ సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లూఫాక్స్ రెస్టారెంట్‌లో మద్యం సేవించడానికి వచ్చిన వారికి ఫంగస్ వచ్చిన బీర్లను అమ్ముతున్నారని ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించామన్నారు. రెస్టారెంట్‌లోని బీర్లను పరీక్షించడానికి శాంపిల్ కోసం రెండు బీర్లను సేకరించినట్లు తెలిపారు. మద్యం సేవించడానికి వచ్చిన వారికి నాణ్యతతో కూడిన మద్యం, ఆహారం అందించాలని పలు సూచనలు చేశారు. ఈయన వెంట కానిస్టేబుల్ అఫ్రోజ్, సిబ్బంది ఉన్నారు.

మంత్రిని సన్మానించిన జువ్వాడి



మంత్రి ఉత్తమ కుమార్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల/మెట్‌పల్లి జనవరి 20 : రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ఉత్తమ్ కుమార్ రెడ్డిని శనివారం కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు స్థానిక నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసారు. హైదరాబాదులోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని స్థానిక నాయకులతో కలిసి సన్మానించారు. స్థానికంగా ఉన్న పార్టీ పరిస్థితులను వివరించారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు పిప్పర రాజేష్, రాజేశ్వర్ గౌడ్, స హదేవ్, కేసుల సురేందర్‌లు పాల్గొన్నారు.

పేదవారిని ఆదుకోవడానికే సంకల్పయాత్ర

బీజేపీ పట్టణాధ్యక్షుడు బోడ్ల రమేష్

మెట్‌పల్లి, జనవరి, 20 : దేశంలోని పేద వారిని ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు తెలియజేడానికే వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నట్లు బీజేపీ పట్టణాధ్యక్షుడు బోడ్ల రమేష్ అన్నారు. శనివారం పట్టణంలోని 26వ వార్డుల్లోని మున్నూరు కాపు సంఘ భవనంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్క నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆశయంతోనే ఆయుష్మాన్ భారత్, పీఎం విశ్వకర్మ యోజన, ముద్రలోన్, కిసాన్ క్రెడిట్ కార్డు, ఉజ్వల గ్యాస్ సలిండర్, కిసాన్ నిధి కింద రైతులకు ప్రతి సంవత్సరానికి రూ. 6వేలు అందజేత, ఆవాస్ యోజన గృహ నిర్మాణం కోసం రూ. 5లక్షలతో పలు సంక్షేమా పథకాలను ప్రజలకు అందజేస్తామని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ధోనికేల నవీన్, గౌతం, అనిల్, రూపేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

లింగ వివక్షపై అవగాహన

మల్లాపూర్, జనవరి, 20 : నేటి సమాజంలో మహిళలు, విద్యార్థులు ఇంట బయట ఎదుర్కొనే లింగ వివక్షతపై జిల్లా సఖీ కేంద్ర నిర్వహకులు మనీలా, ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధి శ్యామల, సామాజిక సేవకులు శ్రావణి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం మండలంలోని గుండంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో చిన్నారులు, మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై రక్షణ పొందే పలు అంశాలను వివరించారు. విద్యార్థులకు, మహిళలకు ఆపద వచ్చిన సమయంలో టోల్ ఫ్రీ నంబర్ 1098, 181కు ఫోన్ చేస్తే జిల్లా కేంద్రం ద్వారా వెంటనే రక్షణ కల్పిస్తామన్నారు. బాలికలు, మహిళల నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేసి వారికి హోప్ ఫై లైఫ్ వారు ఉచితంగా అందించిన నాప్‌కిన్స్‌ను పంపిణీ చేశారు. ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, కార్యదర్శి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య ప్రమాణస్వీకార ఆహ్వాన పత్రం అందజేత



ఎంపీ అర్వింద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

మెట్‌పల్లి, జనవరి, 20 : మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు మైలారపు రాంబాబు ప్రమాణ స్వీకరణోత్సవ ఆహ్వాన పత్రాన్ని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు సంఘం నాయకులు అందజేశారు. శనివారం నిజామాబాద్‌లోని ఎంపీ నివాసంలో ఆయనను ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి మైలారపు లింబాద్రి సంఘం నాయకులతో కలిసి ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 28న పట్టణంలోని సంఘ భవనంలో నిర్వహించే ప్రమాణోత్సవ కార్యక్రమానికి ఆహ్వజరు కావాలని కోరారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు గంప శ్రీనివాస్, చాడ చందు, కోట కిరణ్ పాల్గొన్నారు.

22న భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రాయికల్, జనవరి 20: అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా రాయికల్ పట్టణంలోని క్లబ్ రోడ్డులో గల పురాతన శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఉదయం శ్రీ రామనామ అఖండ నామ సంకీర్తనలు, మహిళలకు శ్రీరామ కోటి రచనలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం శ్రీ వీరాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో భజన సంకీర్తనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వందేమాతర యూత్ సభ్యులు సామల సతీష్, చింతకుంట రాజేష్, కుంచాల ప్రవీణ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి గ్రామ సభలతో సాధ్యం

కోరుట్ల రూరల్, జనవరి 20 : గ్రామాల అభివృద్ధి గ్రామ సభలతో సాధ్యమవుతాయని ఎంపీపీ తోట నారాయణ అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపూర్, గుమ్లాపూర్ గ్రామాలలో ఇంచార్జు ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ నీరజలు వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా చేయ్యవలసిన అభివృద్ధి పనుల వివరాలను సేకరించి పలు పనుల నిర్వహనపై ఎకగ్రీవ తీర్మానం జరిపారు. గ్రామ సర్పంచ్‌లు తోట శారథ - లింగారెడ్డి, అమ్మాయి పాల్గొన్నారు.

అక్షింతలు అయోధ్యకు తరలింపు

కథలాపూర్, జనవరి 20 : కథలాపూర్, రుద్రంగి, మేడిపల్లి మండలాలకు చెందిన మహిళలు భక్తి శ్రద్ధలతో వడ్ల గింజలను చేతి వేళ్లతో వొలసి తయారు చేసిన అక్షింతలను శనివారం అయోధ్యకు పంపారు. కథలాపూర్ మండలం దుంపెట గ్రామానికి చెందిన దోప్పల రమేష్, విశ్వహిందు పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అక్షింతలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య వారికి అప్పగిస్తున్నట్లు తెలిపారు. 41 రోజుల క్రితం దీక్షతో వీటిని సిద్ధం చేస్తున్నట్లు రమేష్ తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



కలెక్టర్ యాస్మిన్ భాషాకు పూలమొక్కను అందిస్తున్న స్వీప్ అధికారులు

జగిత్యాల, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం ఉం టుందని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహనా కార్య క్రమాలను నిర్వహించిన స్వీప్ అధికారుల బృందం మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిసి పూలమొక్క అందించారు. 2023 శాసన సభ ఎన్నికల సమయంలో జిల్లా వ్యాప్తంగా స్వీప్ ఆధ్వర్యంలో గ్రామాలు, మహిళా, యువజన సంఘాలతో పాటుగా అన్ని విద్యా సంస్థలలో పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన పలు పోటీల్లో జగిత్యాలకు చెందిన పలువురు రాష్ట్ర స్థాయిలో బహుమతులు గెలుచుకోవడం అభినందనీయమన్నారు. జగిత్యాలకు చెందిన బోగే అశోక్ దర్శకత్వంలో జానపద కళాకారుడు గడ్డం రమేష్, కళాకారుల బృందం పాటిన పాట, కొడిమ్యాల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థుల నాటిక ప్రదర్శనలు వేర్వేరు విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతులు గెలుచుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి లక్ష్మీనారాయణ, డీఆర్‌డీఏ పీడీ నరేశ్, ఏపీడీ సుధీర్, హౌజింగ్ డీఈ రాజేశ్వర్, సమాచార పౌర సంబందాల అధికారి భీమ్‌కుమార్, సీనియర్ జర్నలిస్టు సిరిసిల్ల శ్రీనివాస్, కళాకారుడు పురుశరాం గౌడ్ పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలి

జిల్లాలో పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబందిత అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని చిలుకవాడలో గల పోలింగ్ కేంద్ర నంబరు 156,157,158,169. 170,171, పురాణిపేటలోని పోలింగ్ కేంద్రం నంబరు 166,172, 183లను ఆకస్మింగా సందర్శించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో చేర్పులు, మార్పుల దరఖాస్తుల స్వీకరణ, ఫొటో మార్పు తదితర కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఓటరు నమోదు, చేర్పులు,మార్పులకు ఈనెల 22వ తేదీ వరకు స్పెషల్ క్యాంపేయిన్ పూర్తవుతుందన్నారు. వేగవంతంగా ఓటరు నమోదు పనులు పూర్తి చేసి, ఆరోగ్యవంతమైన ఓటరు జాబితాను రూపొందించాలని ఆదేశించారు. సూపర్ వైజర్‌లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు, తహసీల్దార్ వరందన్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఓటర్లను 100 శాతం చేర్పించాలి

తహసీల్దార్ మహ్మద్ ఆరిఫొద్దిన్

గొల్లపల్లి : 18 సంవత్సరాలు నిండిప ప్రతి యువతీ, యువకులకు ఓటు హక్కు కల్పించి ఓటరు జాబితాలో 100 శాతం కొత్త ఓటర్లను నమోదు చేయాలని తహసీల్దార్ మహ్మద్ ఆరిఫొద్దీన్ అన్నారు. శనివారం గొల్లపల్లి మండలంలో ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన బీఎల్‌వో కేంద్రాలను తహసీల్దార్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు 18 ఏళ్ల నిండిన ప్రతి యువతీ, యువకులకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును కల్పించాలని అన్నారు. 100 శాతం కొత్త ఓటర్లను ఓటరు జాబితాలో నమోదు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం చిల్వా కోదూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల క్రీడా పోటీలను తహసీల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని కొద్దిసేపు వాలీబాల్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఖాసీం, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న తహసీల్దార్

ఫిజికల్ సైన్స్ పుస్తక ఆవిష్కరణ

- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలి
- ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

బుగ్గారం జనవరి, 20: మండలంలోని విద్యార్థులు ఫిజికల్ సైన్స్ పుస్తకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రానికి చెందిన శ్రీ గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపల్ నక్క రాజు రాసిన సైన్స్ పుస్తకాన్ని శనివారం స్థానిక ఉపాధ్యాయులతో కలిసి అడ్లూరి లక్ష్మణ్ కూమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పుస్తకాన్ని రాసి మండ లంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. మున్ముందు ఇలాంటివి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మంచి పనులు చేయాలని దానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని అన్నారు. అనంతరం ప్రిన్సిపల్ నక్క రాజుని శాలువతో ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం జడ్పీటీసీ బాదినేని రాజేందర్, కాంగ్రెస్ మండల అధ్య క్షుడు వేముల సుబాష్, ఉపాధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్, నాయకులు రేంటం శ్రీధర్, తాడేపు లింగన్న పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

వెల్గటూర్: ఎంతో మహిమ కలిగిన స్తంభంపల్లి శ్రీ వెంకటేశర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామి ఇచ్చారు. శనివారం విప్ అడ్లూరి ఆలయానికి చేరుకోగానే అర్చకులు అనంతస్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే నెలలో స్వామి వారి కల్యాణోత్సవం, జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం

మెట్‌పల్లి, జనవరి, 20 : ప్రతి ఒక్కరు విటమిన్స్ కలిగిన పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డాక్టర్ రణధీర్‌గుప్తా అన్నారు.



మెట్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో మాట్లాడుతున్న వైద్యులు

పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎదుగుతున్న విద్యార్థులు ప్రతి నిత్యం విటమిన్స్ లోపాలు లేని పౌష్టికాహారం తీసుకోవాలి, శరీరంలో గడ్డలులా ఉండి తగ్గకపోవడం పెరగడం జరుగుతూ ఉంటే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేసి వైద్యులను సంప్రదించాలన్నారు.

పొగాకు, గుట్కా వంటి వాటిని వాడడం వలన నాలుకకు నోటి పన్ను తగిలి గాయంగా మారి నాలుక ఉండడం ద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉన్నందున దంత సంబంధిత వైద్యుని సంప్రదించాలన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఆహారం పదార్థలతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రతి క్షుణంగా పరిశీలిన తరువాతనే తీసుకోవాలి, విద్యార్థులు ఎక్కువగా పల్లిపట్టీలు తీసుకోవాలిపలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయలు, కోశాధికారి ఇల్లెందుల శ్రీధర్, ఆర్‌సీ శివశ్రీనివాస్, జెడ్‌సీ గంగుల మురళి, కనకతార, గడ్డం శంకర్, పోలీసు శ్రీనివాస్, వెంకటేశం, గంగాధర్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

యాంత్రీకరణ సాగు విధానంతో ప్రయోజనం

పెగడపల్లి, జనవరి 20 : యాంత్రీకరణ సాగు విధానంతో పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా అధిక దిగుబడి సాధించవచ్చని రైతులకు పెగడపల్లి మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి నవీద్ తెలిపారు. మండల సెర్ప్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన వరినాటు యంత్రం ద్వారా నామాపూర్ గ్రామంలోని జాన కిరాం అనే రైతు పొలంలో వరినాటును శనివారం ఏఈవో నవీద్ ప్రారంభించారు. వరినాటు యంత్రం ద్వారా నాటు వేసుకోవడం ద్వారా మొక్కకు మొక్కకు మధ్య సమానంగా ఖాళీ ఉంటుందని, గాలి వెలుతురు సైతం సక్రమంగా వెలుతుందని తద్వారా పంట దిగుబడి అధికంగా సాధించవచ్చని రైతులు ఈ పద్ధతిపై దృష్టి సారించి అధిక దిగుబడి పొందాలన్నారు.

రాజకీయ కుట్రతోనే ప్రతిపక్ష నేతలపై కేసులు

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్



సబ్ జైలు ఆవరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

జగిత్యాలరూరల్, జనవరి 20 : తప్పుడు కేసులకు భయపడేది లేదని, రాజకీయ కుట్రతోనే ప్రతిపక్ష ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఆరోపించారు. జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్ సర్పంచ్ మారు రాజేశ్వర్ రెడ్డి ఓ కేసులో జైలుశిక్ష అను భవిస్తుండగా శనివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డితో ములాఖత్ అయ్యారు. అన్ని విధాలా కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుం దని, ధైర్యం చెప్పారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు బాలము కుందం, నాయకులు రవీంధర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఆడ పిల్లల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత



అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు



ఆత్మనగర్‌లోని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

రాయికల్, జనవరి 20: ఆడ పిల్లల పరిక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఐసీడీఎస్ సీడీపీవో వీరలక్ష్మి అన్నారు. రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం బేటీ బచావ బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, ఆడ పిల్లల రక్షణకు సంబంధించి విషయాల గురించి వివరించారు. ఆడ పిల్లలను చదివించడంతో పాటు ఎలాంటి సామాజిక సమస్యలు ఎదురైనా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెం.1098లో సంప్రదించాలని తెలిపారు. 18ఏళ్లు నిండని ఆడ పిల్లలకు బాల్య వివాహాలు చేయకూడదని అన్నారు. అనంతరం బేటీ బచావో.. బేటీ పడావోపై ప్రతిజ్ఞ చేశారు. జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని, జనరల్ స్పెషలిస్ట్ గౌతమి, ఉపాధ్యాయులు వనజ, జ్యోతి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: ఆడ పిల్ల లేని ఇల్లు సుఖ సంతోషాలు లేని నరకంలాంటిదని సర్పంచు జరుపుల శ్రీనివాస్, మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డిలు అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని ఆత్మనగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని బేటి బచావో బేటీ పడావో అనే కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. నేటి సమాజంలో మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నరంటే వారి గొప్పతనం అని కొనియాడారు. బేటి బచావో బేటీ పడావో అనే కార్యక్రమంలో భాగంగా వారు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపసర్పంచ్ చిలివేరి విజయ్, ప్రధానోపాధ్యాయుడు సతీష్, కృష్ణవేణి, ప్రభావతి, అచ్యుత్‌రావు, ఏఎన్ఎమ్ వసంత, ఆశ వర్కరు హేమ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గొల్లపల్లి: సమాజ నిర్మాణానికి పునాదులు ఆడ పిల్లలు అని, ఆడ పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీటీసీ గోవిందుల లావణ్య జలపతి అన్నారు. గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆడ పిల్లలకు ఉన్నతమైన చదువులు చదివించి వారికి ఉన్నత మైన స్థానాన్ని కల్పించాలని అన్నారు. చిన్నతనంలో పెళ్లిళ్లు చేయడం వలన పెళ్లి తర్వాత అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని, బాల్య వివాహాలు పెళ్లిళ్లు చేయకూడదన్నారు. సర్పంచ్ దావు మల్లక్క ముత్తయ్య, బీఎల్ వోలు స్వప్న, తిరుమల, ఏఎన్ఎం చిలుకమ్మ, పంచాయతీ కార్యదర్శి జీవన్, ఆశ వర్కర్లు లక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య ఆహ్వాన పత్రికల అందజేత

మల్యాల, జనవరి 20: అయోధ్య రామమందిర రాముని ప్రాణప్రతిష్ఠ మహోత్సవ అహ్వాన పత్రికలను మల్యాలలో విహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, రామ భక్తులు మండల స్థాయి అధికారులు, ప్రముఖులకు అందజేశారు. ఆహ్వాన పత్రికలతో పాటు అక్షింతలు అందించగా శనివారం అన్ని గ్రామాల్లో గల ఆలయాలను శుభ్రపరిచారు. సోమవారం ప్రత్యేక పూజలు, అన్నదానాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, నాగభూషణం, మహేష్, మహిపాల్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు..

శ్రీరాముని పాదుకల ఊరేగింపు

కొడిమ్యాల, జనవరి 20: అయోధ్య రామ మందిరం నుంచి పాదయాత్ర ద్వారా తీసుక వచ్చిన శ్రీరాముని పాదుకలను శనివారం మండలంలోని తిర్మాలాపూర్, పోతారం, సంద్రల్లపల్లి గ్రామాల్లో ఊరేగించారు. శ్రీరాముని పాదుకలను భక్తులు అంజనేయ స్వామి ఆలయాల్లో పెట్టి పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచు పద్మ మల్లేశం యాదవ్, మాజీ సర్పంచు హరెందర్, గ్రామాల నాయకులు శంకర్, రఘు, వెంకటేష్, సతీష్, సాయి, అంజయ్య, సాయిక్రిష్ణ, వెంకీ, లక్ష్మన్, అయోధ్య నుంచి పాదుకలను తీసుకవచ్చిన బృందం సభ్యులు పాల్గొన్నారు.

వర్గీకరణ పేరుతో కాలయాపన తగదు

ధర్మపురి, జనవరి 20: ఎస్సీ వర్గీకరణ కమిటీల పేరుతో కాలయాపన చేయవద్దని తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు మెడపట్ల దుబ్బయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసమే ఎస్సీ వర్గీకరణపై బీజేపీ ప్రభుత్వం కమిటీ వేసిందని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం జస్టిస్ రామ చంద్రరాజు కమీషన్, ఉషా మెహ్రా కమీషన్ వేసిందని ఆయన తెలిపారు. ఆ రెండు కమిటీల ఆధారంగా ఎస్సీ వర్గీకరణ బిల్లు రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్ష

ధర్మపురి: మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాలలో జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్ష కోసం 240 మంది విద్యార్థులు అలాట్ కాగా 191 మంది హాజరయ్యారు. క్లస్టర్ లెవల్ పరిశీలకులు గా మండల విద్యాధికారి బత్తుల భూమయ్య, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌గా రావులపెల్లి వెంకట రమణ, పరిశీలకులుగా కె. శ్రీనివాస్ వ్యవహరించారు.

అక్రమ కేసులు ఎత్తి వేయాలి

జగిత్యాలరూరల్, జనవరి 20: మండలంలోని నర్సింగాపూర్ శివారులో గుడిసెలు ఏర్పాటు చేసుకొని ఇంటి స్థలం కోసం పోరాడుతున్న ప్రజలను ప్రాథమిక ఆధారాలు లేకుండా గుడిసెలను తొలగించి 9 మందిని అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని ఆల్ ఇండియా లాయర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది పార్థసారధి అన్నారు. శనివారం నర్సింగాపూర్‌లో గుడిసెలు ఏర్పాటు చేసుకున్న ప్రదేశాన్ని రాష్ట్ర బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని పార్థసారధి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్, మాధవరెడ్డి, కుమార్, సుద ర్శన్, గణేష్, సురేష్ లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహోత్సవాలు

మెట్‌పల్లి రూరల్, జనవరి, 2 : మండలంలోని వెల్లుల్ల గ్రామా శివారులోని దసరా గుట్టపైన గల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం బ్రహోత్సవాలు కొనసాగుతున్నాయి. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం నుంచి పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తొగిటి అంజయ్య, మారు మురళి, అల్లూరి సంజీవ్, లక్ష్మరెడ్డి, గంగారెడ్డి, పురోహితులు నంబి గోపాలకృష్ణశర్మ, హనోహర్‌శర్మ, రాజేంద్రశర్మ, మౌళిశర్మ, కిషన్‌శర్మ, గంగాప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామసభలను సజావుగా నిర్వహించాలి

జగిత్యాలరూరల్, జనవరి 20: మండలంలోని గ్రామాల్లో గ్రామసభలను సజావుగా నిర్వహించాలని జగిత్యాల ఎంపీడీవో రాజేశ్వరి అన్నారు. శనివారం జగిత్యాల మండలంలోని మోతె, అంబారిపేట, హస్నాబాద్ గ్రామ పంచాయితీల్లో నిర్వహించిన గ్రామసభలను ఎంపీడీఓ శైలజా రాణి తనిఖీ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయితీల్లో జీపీడీపీ 2024-25 సంవత్సరంలో భాగంగా గ్రామనమూనా మ్యాప్‌ను రూపొందించి గ్రామస్థులకు వివరించామన్నారు. ఎంపీవో సలీం, సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

గొల్లపల్లి, జనవరి 20: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శ్రేణి ర్యాంక్‌లు సాధించి కళాశాలల 100 శాతం ఉత్తీర్ణత నమోదు చేయాలని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి అడ్లూరి కాంత కుమారి అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థు లకు అల్పాహార కార్యక్రమాన్ని శనివారం వారు ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచులు రేవెళ్ల సత్యనారాయణ గౌడ్, చిర్ర గంగాధర్, పురంశెట్టి పద్మ వెంకటేష్, సురతాని రాజ్యలక్ష్మితిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ పాల్గొన్నారు.